క్లుప్తంగా

నాయకుల సంబరాలు


కేశవపట్నంలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మానకొండూర్: అసెంబ్లీలో ఏబీసీడీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించిన నేపథ్యంలో ఎస్సీ సెల్ మానకొండూర్ మండల అధ్యక్షుడు కనకం అశోక్ ఆధ్వర్యంలో మానకొండూర్‌లోని పల్లె మీది చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, నాయకులు చలిగంటి ఓదెలు, జీడి శ్యామ్, కనకం కుమార్, రాపాక సుభాష్, కొండ్ర రాంబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

శంకరపట్నం: అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించిన నేపథ్యంలో మండలంలోని కేశవపట్నం అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చంద్రమౌళి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణాసంచాకాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్ వైస్‌చైర్మన్ తిరుపతి, మాజీ సర్పంచ్‌లు రాజకొంరయ్య, తిరుపతి, నాయకులు శంకర్, సుదర్శన్,సాగర్, కిష్టయ్య, సదానందం,సంపత్ ఉన్నారు.

బీసీ నాయకుల హర్షం

మానకొండూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇచ్చిన హామీ ప్రకారం బీసీ కులగణన పూర్తి చేసి శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంగా గన్నేరువరంలో కాంగ్రెస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు మార్గం మల్లేశం మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. బీసీ కులగణన బిల్లు రాజకీయ, విద్య, ఉపాధి రంగాలకు దోహదపడుతుందని బీసీ కులగణన బిల్లు చారిత్రాత్మకమని ఆనందం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బీసీ సెల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రవి, బుర్ర తిరుపతి గౌడ్, పెంకర్ల ప్రశాంత్, ముక్కెర అభిలాష్ అనిల్, మంగరాపు రాపోలు హరీశ్, కూన కొమురయ్య, పాకాల పర్శరాం, యూత్ ప్రెసిడెంట్ రాపోల్ నవీన్ దేశరాజ్ అనిల్ నవీన్ పాల్గొన్నారు.

కేసులు ఎత్తివేయాలని ఆందోళన


కోర్టుకు హాజరైన నాయకులు, రైతులు

చొప్పదండి: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రభుత్వాలపై పోరాటం చేసిన అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులపైన నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించారు. 2019లో గుమ్లాపూర్ చెరువును నీటితో నింపాలని నిరసన వ్యక్తం చేస్తే కేసు నమోదు చేశారని, దీంతో తాము కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్య క్తం చేశారు. కార్యక్రమంలో వెల్మ బాపురెడ్డి, మునిగాల రాజేందర్‌లతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

రామడుగు: రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై గోపాల్‌రావుపేట శ్రీవీరాంజనేయరెడ్డి సంక్షేమ సంఘం నాయకులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పీచు రాంకృష్ణారెడ్డి, కర్ర విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు చాడ దామోదర్‌రెడ్డి, ఎడవెల్లి నర్సింహారెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, కర్ర ఆశోక్‌రెడ్డి, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, మహిపాల్‌రెడ్డి, అనంతరెడ్డిలతో పలువురు పాల్గొన్నారు.

చిగురుమామిడి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషించడం సరికాదని ఆయనపై కాంగ్రెస్ అధిష్ఠానం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మండలంలోని ఓసీ ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం సమావేశమై మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం ఏంటని తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణం వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిగురుమామిడి మండల ఓసీ ఐక్యవేదిక ప్రతినిధులు, చిగురుమామిడి సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, చిటుమల్ల రవీందర్, శ్రీనివాస్, గంగు నాగేశ్వరశర్మ, కాటం సంపత్ రెడ్డి, కల్వల రాజేశ్వర్‌రెడ్డి, పోటు మల్లారెడ్డి, నాగెల్లి రాజిరెడ్డి, ఇనుగాల శ్రీనివాస్‌రెడ్డి, సంధి రాజిరెడ్డి, గడ్డం సురేందర్‌రెడ్డి, కూతురు సంపత్‌రెడ్డి, నల్లాల మధుసూదన్, పీచు మల్లారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

లక్ష్యం దిశగా అడుగులు

- పన్నుల వసూలులో జమ్మికుంట మున్సిపల్ ముందంజ
- వందశాతం పూర్తి చేస్తామని ధీమా
- రూ.3.14 కోట్లకు రూ.2.38 కోట్లు వసూలు
- తాజా మాజీ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది సహకారం



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో మౌలిక వసతులు, రోడ్లు డ్రైనేజీలు, అత్యవసర పనులు చేపట్టడంలో మున్సిపల్‌కు ఆదాయం కీలకం. ఆదాయం పన్నుల ద్వారానే సమకూరుతుంది. ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి అధికారుల పర్యవేక్షణ, సిబ్బంది మెరుగైన పనితీరుతోనే పన్నుల వసూలు సాధ్యమవుతోంది. పన్నుల వసూలులో జమ్మికుంట మున్సిపల్ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది. వందశాతం లక్ష్యం దిశగా అడుగులు వేస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతోంది. పన్నుల వసూలులో జనవరి వరకు రాష్ట్రలో మొదటిస్థానంలో ఉంది. బల్దియా టార్గెట్ రూ.3.14 కోట్లు కాగా జనవరి వరకు రూ.2.38 కోట్లు వసూల్ చేసి దూసుకుపోతోంది. 2024–25 ఆర్థిక సంవత్సరం చివరి వరకు వంద శాతం పూర్తి చేసే దిశగా ముందుకుసాగుతోంది. కమిషనర్, అధికారులు, బిల్ కలెక్టర్ల పన్నుల వసూలుపై ప్రత్యేక సమావేశాలు, క్షేత్రస్థాయి పరిశీలనతోనే సాధ్యమవుతుంది. మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ విధులు నిర్వహణలో ప్రత్యేకత కనబరుస్తుండటంతో గణతంత్ర దినోత్సవం రోజు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో ఉదయం 8 గంటలకే వార్డు ఆఫీసర్లు విధుల్లో చేరేవారు. పన్నుల వసూలు, బకాయిదారులను ప్రత్యేకంగా కలిసి అవగాహన కల్పించారు. అత్యధికంగా పన్నులు వసూలు చేసిన పలువురుసైతం కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

స్పెషల్ డ్రైవ్‌తో వసూలు



మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో టీంలు ఏర్పాటు చేశాం. వార్డు ఆఫీసర్లకు వర్క్ కేటాయించడంతోపాటు పన్ను బకాయిదారులకు ఫోన్, ఎస్ఎంఎస్‌లు చేశాం. అధికారులు, వార్డు ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశాలు, పరిశీలన, పర్యవేక్షణ నిర్వహించాం. తాజా మాజీ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది, ప్రజల సహకారంతో పన్నుల వసూలు సాధ్యమవుతోంది. ఆర్థికసంవత్సరంలోపు వందశాతం పన్నులు వసూలు చేస్తామనే ధీమా ఉంది.

– ఎండీ అయాజ్, కమిషనర్, జమ్మికుంట

కరాటే, సైన్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న సీఐ తిరుమల్‌గౌడ్


బహుమతి అందజేస్తున్న హెచ్‌ఎం, టీచర్లు

హుజూరాబాద్: ముంబైలో జరిగిన కరాటే పోటీల్లో హుజూరాబాద్‌కు చెందిన సాయిసంతోష్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కరాటే మాస్టర్ బాబురావు బుధవారం తెలిపారు. ముంబైలోని ప్రియదర్శిని ఇండోర్ స్టేడియంలో వరల్డ్ పులకాశి షోటోఖాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 14 ఏళ్ల లోపు కట్టాస్ విభాగంలో స్వర్ణం సాధించగా, స్పారింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. ప్రతిభ కనబర్చిన విద్యార్థికి సీఐ తిరుమల గౌడ్‌తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పాకాల యశ్వంత్ రెడ్డి మండల స్థాయి ఫిజికల్ సైన్స్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచారు. బుధవారం హెచ్‌ఎం సీహెచ్ అనురాధ, ఉపాధ్యాయ బృందం విద్యార్థికి బహుమతి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

చొప్పదండి: మండలంలోని రాగంపేట ప్రాథమిక పాఠశాలలో టీచ్ ఫర్ చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ జిల్లా స్థాయిలో గెలుపొందిన 3,4, 5వ తరగతుల విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రుద్ర రవీందర్, టీచ్ ఫర్ చేంజ్ బాధ్యులు సాయన్న, టీచర్లు శంకరయ్య, విజయలక్ష్మీ, కనకయ్య, శశికళలతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష


రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నేతలు

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో భూ నిర్వాసితులు డీ–4 కింద సబ్‌మైనర్ కెనాల్ ఎల్–21ను రద్దు చేయాలని కోరుతూ 31 మంది సన్న, చిన్నకారు రైతులు బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సబ్‌మైనర్ కెనాల్‌తో ఏలాంటి ప్రయోజనంలేదని అధికారులకు పలుమార్లు చెప్పినా వినడంలేదని, విలువైన భూములు కోల్పోతే జీవనాధారం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పునరాలోచన చేయాలని కోరారు. దీక్షకు బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్, సామాజికవేత్త మంద శ్రీనివాస్, బీఎస్పీ జిల్లా నాయకులు శంకర్,వెంకటేశ్, నియోజకవర్గం అధ్యక్షుడు రాజు సంఘీభావం ప్రకటించారు. నిర్వాసితుల న్యాయమైన డిమాండ్‌ను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దీక్షలో నిర్వాసితులు మంథని మహేందర్, శ్రీనివాస్, సమ్మయ్య, సంపత్, వంతడ్పుల తిరుపతి, వెంకటేశ్వర్లు, మహిళా రైతులు పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లిస్తేనే రాయితీ


మాట్లాడుతున్న జోనల్ అధికారి సమీన

చిగురుమామిడి: బ్యాంకు రుణాలు సక్రమంగా చెల్లిస్తేనే రాయితీలు వర్తిస్తాయని యూనియన్ బ్యాంకు జోనల్ ఆఫీసర్ సమీన అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మనపల్లి జీపీ కార్యాలయం ఎదుట రైతులు, స్వశక్తి సంఘాల మహిళలకు బ్యాంకు రుణాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఐదెకరాల వరకు వ్యవసాయభూమి ఉంటే రూ.రెండు లక్షల వరకు రుణాలు పొందవచ్చన్నారు. పంట రుణాలను ఏడాదిలో ఒకనెల ముందే రెన్యూవల్ చేస్తే మిత్తీడబ్బులు వాపస్ రావడంతో పాటు అదనపు లోను ఇస్తామన్నారు. స్వశక్తి సంఘాల మహిళలకు రూ.ఇరవై లక్షల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు ఇస్తున్నామని, క్రమం తప్పకుండా చెల్లించిన వారికి రూ. ఐదులక్షల వరకు వ్యక్తిగత, తదితర రుణాలు ఇస్తామన్నారు. యూనియన్ బ్యాంకు హౌజ్‌లోన్ రూ.పన్నెండు లక్షల వరకు ఇస్తుందని క్రమం తప్పకుండా రుణాలు చెల్లిస్తే ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద రూ.రెండున్నర లక్షల రాయితీ పొందే అవకాశం ఉందని, అర్హులకు ముద్ర రుణాలతోపాటు బ్యాంకు ఖాతా తీసుకున్న వెంటనే ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చిగురుమామిడి యూనియన్ బ్యాంకు మేనేజర్ భానుప్రకాశ్, ఫీల్డ్ ఆఫీసర్ సుక్‌పాల్ సింగ్, రైతులు గుజ్జుల తిరుమల్‌రెడ్డి, తాడ వాసుదేవరెడ్డి, దరిపెల్లి సంపత్, సీఏలు రజిత, నిర్మల, జ్యోతి పలువురు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

జమ్మికుంట: అజాగ్రత్త బైక్ నడుపుతూ సైకిల్‌పై వస్తున్న ఓ వ్యక్తిని వెనుక నుంచి ఢీకొట్టిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు... అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో హుజూరాబాద్ మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన రసూల్ హైమద్ సైకిల్‌పై జమ్మికుంట పట్టణానికి వస్తుండగా ఇల్లందకుంట మండలం మల్రివానిపల్లి గ్రామానికి చెందిన ఎండ్ల ఆనంద్ అనే యువకుడు బైక్‌తో ఢీకొట్టాడు. రసూల్‌హైమద్‌కు తీవ్రగాయాలు కాగా ఓప్రైవేటు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హనుమకొండకు తరలించారు.

కోతుల దాడిలో మహిళకు గాయాలు

శంకరపట్నం: మొలంగూర్‌లో కోతుల దాడిలో వెనగంటి భూలక్ష్మికి (62) తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంటి ఆవరణలో పనులు చేస్తుండగా కోతులు గుంపుగా వచ్చి గాయపర్చడంతో కుటుంబసభ్యులు ఆటోలో హుజూరాబాద్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కోతుల దాడిలో పలువురు గాయపడగా, భూలక్ష్మికి తీవ్రగాయాలయ్యాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కోతుల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.

ఎస్సై శ్వేత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన ఎస్సై కొక్కుల శ్వేత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ఆమె కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. శ్వేత మృతి తీరని లోటని ఆమె కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. వెంట ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

14న బహిరంగ వేలం

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో టెంకాయలు, వాహన, స్వామివారి పూజా సామగ్రి విక్రయానికి ఈనెల 14న ఆలయ ఆవరణలోని కాలక్షేప మండపంలో సీల్డ్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నామని ఆలయ ఈవో మారుతి తెలిపారు. ఏప్రిల్ 1 2025 నుంచి మార్చి 31 2026 వరకూ టెండర్ ఉంటుందని, టెంకాయలు, వాహన, స్వామివారి పూజా సామగ్రి విక్రయానికి రూ.ఐదు లక్షలు, లడ్డు, పులిహోర ప్రసాదం విక్రయానికి రూ.లక్ష డిపాజిట్ చెల్లించాలని ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

ముందస్తు అరెస్టు

జమ్మికుంట: మండలంలోని ఆయాగ్రామాల మాజీ సర్పంచులను బుధవారం ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని సెక్రటేరియట్‌కు ముట్టడికి తరలివెళ్లనున్న నేపథ్యంలో అరెస్ట్ చేశామన్నారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వదిలిపెట్టారు.

మైనార్టీ పాఠశాలలో ప్రత్యేక శిబిరాలు

కరీంనగర్‌రూరల్: మొగ్దుంపూర్‌లోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్, బాయ్స్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించిన ఫైర్‌ఫ్లెస్, సూపర్‌నోవా ప్రత్యేక శిబిరాలు బుధవారంతో ముగిశాయి. గత నెల 27 నుంచి 7, 8వతరగతి విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, కౌమార దశలో వచ్చే మార్పులు, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ మాట్లాడుతూ.. శిబిరాల నిర్వహణతో విద్యార్థుల్లో మానసిక ధైర్యం పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్రపర్యటన



తిమ్మాపూర్: మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లాలోని వరల్డ్ ఇస్కాన్ టెంపుల్, రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత, సిబ్బంది పాల్గొన్నారు



శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ శ్మశానవాటిలో బోరుమోటార్‌కు మరమ్మతు చేశారు. ఆరు నెలలుగా బోరుమోటార్ పని చేయకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ భాస్కర్‌కు సమస్య విన్నవించినా పట్టించుకోవడంలేదని బుధవారం సాక్షిలో వాట్సాప్ కథనం ప్రచురితం కావడంతో ఉన్నతాధికారులు స్పందించారు. మరమ్మతులు చేయించాలని ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు.

సాక్షి స్పందన

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

పేదల ఆరోగ్యానికి అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్/తిమ్మాపూర్: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆరోగ్యశ్రీతోపాటు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించే ఎల్వోసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన మహిళకు మంజూరైన రూ.2.5 లక్షల ఎల్వోసీని ఆమె బంధువులకు బుధవారం హైదరాబాద్‌లో అందజేశారు. ఇప్పటి వరకు మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా 114 మందికి రూ.3.53 కోట్ల ఎల్వోసీలు అందజేశామన్నారు. అధునాతన వైద్యం, శస్త్రచికిత్స తప్పనిసరైనప్పుడు సర్కార్ సాయం కోసం ముఖ్యమంత్రికి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎల్వోసీలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వివరించారు. సిఫారసు చేసిన వారందరికీ ఎల్వోసీల మంజూరుకు తనవంతు కృషి చేశానన్నారు. రోగులు నయాపైసా చెల్లించాల్సిన అవసరం ఉండదని, బిల్లలను ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. బిల్లులు చెల్లించలేని నిరుపేదలకు ప్రభుత్వం అందించే సాయం వరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన


మాట్లాడుతున్న కల్నల్ కేసీరావు

రామడుగు: మండలంలోని గుండి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌పై చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ఎన్డీఏ డైరెక్టర్ కల్నల్ కేసీ రావు అవగాహన కల్పించారు. బుధవారం పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. 40 ఏళ్ల దేశసేవలో తాను నిర్వహించిన పలు కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో అంబటి వేణుకుమార్, ప్రధానోపాధ్యాయులు భగవంతయ్య, ఉపాధ్యాయులు దయకర్, రమాదేవి, ఉమర్‌అలీ, జయ, వినయ్‌కుమార్, కవిత, మంజుల, ప్రదీప్, రాజు,రమేశ్ పలువురు పాల్గొన్నారు.

విటమిన్ తోటలకు కేరాఫ్ ప్రభుత్వ పాఠశాలలు


కొత్తిమీరలో కలుపుతీస్తున్న విద్యార్థినులు

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి, బొమ్మనపల్లి, రేకొండ, చిగురుమామిడి ప్రభుత్వ జెడ్పీపాఠశాలలు విటమిన్ తోటలకు కేరాఫ్‌గా మారాయని మండల విద్యాధికారి పావని అన్నారు. బుధవారం ఇందుర్తి పాఠశాలలో విద్యార్థులకు కూరగాయల సాగు, ప్రాముఖ్యతపై వివరించారు. కూరగాయలు, ఆకుకూరల్లోని పోషకాలు విద్యార్థులకు వివరించాలని ఉపాధ్యాయులను కోరారు. ఓ స్వచ్ఛంద సంస్థ అందించిన కూరగాయలు, ఆకుకూరల విత్తనాలను ఆయా పాఠశాలల ఆవరణల్లో సాగుచేశామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కిచెన్ గార్డెన్ పేరును విటమిన్ గార్డెన్‌గా నామకరణం చేశామని సేంద్రియపద్ధతిలో సాగు లాభదాయకమని ఎంఈవో వివరించారు.


సీఐటీయూ నాయకుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద సీఐటీయూ నాయకులు బుధవారం నిరసన తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలపై పన్నులు వేస్తూ కార్పొరేట్ పెద్దలకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దోచిపెడుతుందని ఆరోపించారు. కార్మిక, కర్షకులకు కోతలు పెట్టి సంపన్నులకు లాభాలు పంచే విధంగా పనిచేస్తుందని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం, నిరుద్యోగ సమస్యను విస్మరించిందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించాలని పేదలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మండల కన్వీనర్ రమేశ్, నాయకులు రవీందర్ రావు, ఆసాల సారయ్య, రాజేశ్వర్‌రావు, పోచాలు, కిరణ్, ప్రవీణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ పీఎం మోదీ, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయ, రక్షణ, వృత్తినైపుణ్య రంగాలు, నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారవర్గం, ఉద్యోగులకు మేలు చేసే విధంగా రూ.12లక్షల వరకు ఆదాయపన్ను లేకుండా రాయితీ ఇచ్చారని, కాంగ్రెస్ అవాస్తవాలు ప్రచారం చేస్తుందని, రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, నాయకులు రవీందర్, రాజేశ్‌ఠాగూర్, ఇటుకాల స్వరూప, రాకేశ్‌ఠాగూర్, గణేష్, కొమ్ము అశోక్, బచ్చు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.